నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రాజన్న సిరిసిల్ల

ఆదివారం 19 నవంబర్ 2023 | SUNDAY, NOVEMBER 19, 2023 | RAJANNA SIRCILLA | పేజీలు : 12 PAGES





సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో బూత్ కమిటీల సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్

## సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- మంత్రి కేటీఆర్‌కు లక్షకు పైగా మెజార్టీ అందించండి
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్
- తంగళ్లపల్లి, ముస్తాబాద్ మండలాల పోలింగ్‌బూత్ స్థాయి ఇన్‌చార్జిలతో సమావేశం

.. 11లో

తెలంగాణ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి. బీఆర్‌ఎస్ ప్రకటించిన మ్యానిఫెస్టోలోని అంశాలను గడపగడపకూ వెళ్లి వివరించండి. సిరిసిల్ల బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి కేటీఆర్‌కు లక్షకు పైగా మెజార్టీ వచ్చేలా కష్టపడి పనిచేయండి'.. అని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ సూచించారు. శనివారం ఆయన జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో తంగళ్లపల్లి, ముస్తాబాద్ మండలాల పోలింగ్‌బూత్ స్థాయి ఎన్నికల వారియర్స్‌తో సమావేశమై, పలు సూచనలు చేశారు.

**- సిరిసిల్ల/ సిరిసిల్ల టౌన్, నవంబర్ 18**

# 10 హెచ్‌పీ మోటర్లపై రచ్చ

..వివరాలు 6లో

**కాంగ్రెస్ పూటకోమాట.. రైతులను ఆగం చేసే కుట్ర**

- పెద్ద మోటర్లకు మారితే ఒక్కో రైతుపై లక్ష దాకా ఆర్థిక భారం
- భూగర్భ జలాలు తగ్గిపోయే ప్రమాదం
- రేవంత్ వ్యాఖ్యలపై మండిపడుతున్న రైతులోకం
- ఎవుసానికి 10 హెచ్‌పీ వాడుతరా..? అంటూ సూటి ప్రశ్న
- కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారంటూ ఆగ్రహం
- మళ్లీ మాటమార్చి 24గంటలు అనడంపై విమర్శలు
- ఆ పార్టీ నాయకులను నమ్మితే నిండా మునగడం ఖాయమని హెచ్చరిక
- ప్రస్తుతమున్న విద్యుత్ సామర్థ్యం సరిపోదంటున్న అధికారులు



### 10 హెచ్‌పీ మోటర్లు వద్దేవద్దు



మాది ఎల్లారెడ్డిపేట మండలంలోని పదిర గ్రామం. నాకు పదిర–హరిదాస్‌నగర్ శివారులో మూడు ఎకరాల పొలం ఉన్నది. కేసీఆర్ సార్ వచ్చినప్పటి నుంచి మంచిగ కరెంటు ఇస్తున్నడు. ఎప్పుడూ తడి ఆరకుండా పొలం పారుతున్నది. ఏటా రెండు పంటలు తీస్తున్నాను. నీళ్లు, కరెంటుకు కొదువలేదు. తెలంగాణ రాకముందు ఎంతో మంది రైతులు రాత్రిపూట కరంటు కోసం పొలాల వద్దకు సమయం సరిగా లేక రాత్రిల్లు ఇబ్బందులు పడి చనిపోయారు కూడా. కాంగ్రెసోళ్లు చెబుతున్నట్లు 10హెచ్‌పీ మోటర్‌తో మూడు గంటల్లోనే పొలం పారిచడం కలవని పని. మూడు గంటలే ఇస్తే రైతులు ఇబ్బందిపడాల్సి వస్తది. 10హెచ్‌పీ మోటర్ల మంజూరుకు దాదాపు లక్ష రూపాయలు, పైపులు, ఫిట్టింగ్‌కు కూడా ఖర్చు బాగానే అయితది. ఇంతగనం ఖర్చు రైతులు ఖర్చుపెడతరా. 10హెచ్‌పీ మోటర్లతో ఇంత ఆగంగా నీళ్లెత్తిపోసుడెందుకు. కేసీఆర్ సారు 24గంటల ఇస్తున్న కరంటుతో ఇబ్బందిలేకుండా ఉన్నది. రేవంత్‌రెడ్డికి పొలాల మీద, పారుకం మీద తెల్వక అట్ల మాట్లాడుతున్నడు. రైతుల కష్టాలు తెలిసిన కేసీఆర్ సారు ఉండవట్టే ఎక్కడో ఉన్న గోదారి నీళ్లు మా పొలాలకు అచ్చినయి. రందీ లేకుండా ఎప్పుడైనా పొలంకాడికి వెళ్లి పంటలకు నీళ్లు పెడుతున్నాం. మాకు మూడు గంటల కరంటు, 10హెచ్‌పీ మోటర్లు వద్దు.

**- ఎక్కలదేవి పరశురాములు, రైతు, పదిర (ఎల్లారెడ్డిపేట)**

అన్నదాతలను ఆగం చేసేందుకు కాంగ్రెస్ కుట్రలు పన్నుతున్నదా? 24 గంటల కరెంట్‌పై మాయమాటలు చెబుతున్నదా..? పూటకోమాటతో పుట్టిముంచే కుట్రలు చేస్తున్నదా..? అంటే రైతులోకం అవుననే తేల్చి చెబుతున్నది. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్న తీరే అందుకు నిదర్శనమని ఆగ్రహిస్తున్నది. ఓసారి రైతులకు మూడు గంటల కరంటే చాలని, మరోసారి 10 హెచ్‌పీ మోటర్లు బిగించుకుంటే సరిపోతుందని, ఇప్పుడు మ్యానిఫెస్టోలో 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తామంటూ డ్రామాలు ఆడుతున్నదని మండిపడుతున్నది. వ్యవసాయంపై కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని, అన్నదాతలను అప్పులపాల్జేసేలా వ్యవహరిస్తున్నారంటూ భగ్గుమంటున్నది. అసలు రేవంత్ చెప్పినట్టు.. ఎవుసానికి ఎవరైనా పెద్ద మోటర్లు వాడుతరా..? వాడితే బోర్లుంటయా..? భూమిలో నీళ్లుంటయా..? ఊటలొస్తయా..? అని ప్రశ్నిస్తున్నది. 10 హెచ్‌పీ పెట్టాల్సి వస్తే ప్రతి రైతుపైనా లక్ష రూపాయల వరకు భారం పడుతుందని, ఉమ్మడి జిల్లాలో 4.18 లక్షల మంది కర్షకుల బతుకులు ఆగమవుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నది. ఆ పార్టీ నేతలు అజ్ఞానంలో ఉన్నారని, తాము చేసిన తప్పులను సరిదిద్దుకొనేందుకు అడ్డదిడ్డమైన సలహాలు ఇస్తున్నారని ఎద్దేవా చేస్తున్నది. వాళ్లను నమ్మితే నిండా మునగడం ఖాయమని హెచ్చరిస్తున్నది.

**- కరీంనగర్, నవంబర్ 18**
**(నమస్తే తెలంగాణ ప్రతినిధి)**

..12లో

## బీడు భూములను సాగులోకి తెచ్చినం



కథలాపూర్ :పెగ్గెర్ల గ్రామంలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు

- 'ఎత్తిపోతల'తో మండలాన్ని సస్యశ్యామలం చేసినం
- గెలిచిన తర్వాత సమస్యలన్నీ పరిష్కరిస్తాం
- కథలాపూర్ మండల ఎన్నికల ప్రచారంలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు

.. 12లో

## బీఆర్‌ఎస్‌తోనే సంక్షేమం

- అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వదించండి
- కాంగ్రెస్‌ను నమ్మితే గోసపడుతాం
- మానకొండూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్
- పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం

..12లో



ఇల్లంతకుంట: ప్రచారంలో మాట్లాడుతున్న మానకొండూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయి

## నిండుమనసుతో రామన్నను ఆశీర్వదించండి

- గులాబీ జెండానే తెలంగాణకు శ్రీరామరక్ష
- వీర్నపల్లి, బాబాయిచెరువుతండాలో ఎన్నికల ప్రచారంలో నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు



సిరిసిల్ల బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా వీర్నపల్లిలో నినదిస్తున్న నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు